
నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 08 మార్చి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు



# ప్రజా సమస్యలు అధికారులకు పట్టదా?

### పునరావృతం కాకుండా చూడాలి
### నీటి ఎద్దడి లేకుండా చేయాలి
### సమిష్టిగా పనిచేసి పరిష్కరిద్దాం
### ఎంపీపీ పెయ్యల. సంపూర్ణమ్మ



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ప్రజా సమస్యలు వాటి పరిష్కరణ విషయంలో అధికారులు ఆలక్ష్యం వహించరాదని అనంతసాగర మండల అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలు సమస్యల వినతి పత్రాలతో మండల ప్రజలు ఆయా శాఖ అధికారుల వద్దకు వెళితే అసలు స్పందనే లేదని తమతో పాటు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు. సర్వసభ్య సమావేశంలో మరలా మరలా అవే సమస్యలు ప్రస్తావన రావడం సరికాదన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యల పరిష్కరణకు కృషి చేద్దామని సమావేశంలో పిలుపునిచ్చారు. రాబోవు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే నీటి ఎద్దడి నీ ఎదుర్కొనే గ్రామాలను గుర్తించి ఆ సమస్య రాకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను కోరారు. ఆయా శాఖల అధికారులు పలు అభివృద్ధి నివేదికలను సమావేశంలో వివరించారు. లక్షల రూపాయలతో మంచినీటి పంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేస్తుంటే కొందరు అక్రమ కనెక్షన్ల ద్వారా మంచినీరు చివరి ప్రాంతానికి పంపిణీ కాలేని పరిస్థితి ఉన్నదని ఆర్డబ్ల్యూఎస్ జేఈ అన్నారు. మండలంలో 16 గ్రామాల్లో చుక్కల భూములకు సంబంధించి సమస్యను పరిష్కరించామని ఆర్ ఐ గిరీష్ అన్నారు. 2298 లబ్ధిదారులకు గాను 3928 ఎకరాల భూములకు ఉన్న అవాంతరాలను నిషేధిత ల్యాండ్ మార్క్ నుంచి తొలగించామని తెలిపారు. ఎంపీడీవో మన్సూర్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధి విషయంలో తప్పనిసరిగా ఈ కేవైసీలు చేయించాలని ఆయా శాఖ అధికారులు కోరారు. మండలంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఇటీవల మెరుగైన సిసి రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. రెండు కోట్ల 53 లక్షల కు సంబంధించి రోడ్లు పూర్తయ్యాయని, ఒక కోటి 80 లక్షలకు సంబంధించి పనులు జరగాల్సి ఉందని తెలిపారు. పిఎం కిసాన్ పథక లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకోక నష్టపోతున్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆర్. బి. కెలను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం విషయంలో జిల్లాలో మండలం మెరుగైన స్థానంలో ఉండటం ఆనందంగా ఉందని ఎంపీడీవో అన్నారు. సమావేశానికి వచ్చి మౌనంగా ఉండి వెళ్లిపోవడం తరువాత పలు సమస్యలను తీసుకురావడం సరికాదని ఎంపీడీవో ప్రజాప్రతినిధులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. సమావేశాన్ని మంచి వేదికగా చేసుకోవాలని ముందస్తుగానే సమస్యలను గుర్తించి వాటిని ప్రస్తావించి అధికారులను ప్రశ్నించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నిర్బంధ విద్యకు ప్రభుత్వం చేయూత

### ఎంఈఓ బాలకృష్ణారెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లోనూ ఉచిత నిర్బంధ విద్యకు సంబంధించి వినూత్న కార్యక్రమం చేపట్టింది అన్నారు. 25 శాతం విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లించేలా చొరవ తీసుకుంది అన్నారు. తద్వారా నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య చదవాలన్న కోరిక నెరవేరుతుంది అన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థతోపాటు , పాఠశాలల రూపురేఖలు మార్చి అధునాతన సాంకేతిక వ్యవస్థ ఏర్పాటుతో విద్యార్థులకు భవిష్యత్ భరోసాను కలిగించిందని అనంతసాగర మండల ఎంఈఓ 1 ఎం బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి మొత్తం 368 మంది విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. సోమశిల, రేవూరు, అనంతసాగరం గ్రామాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటికే ఉపాధ్యాయులకు పలుమార్లు సూచనలు చేశామన్నారు. ఆంగ్ల బోధన,



డిజిటల్ తరగతుల నిర్వహణ ద్వారా విద్యార్థులలో ఆసక్తికర అభ్యసన జరుగుతోంది అన్నారు. నాడు నేడు పనులకు సంబంధించి ఇటీవల 69 లక్షలు మంజూరయ్యాయి అన్నారు. నిధులను 27 పాఠశాలలకు సంబంధించి వివిధ రకాల పనులకు కేటాయించామన్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, ఎలక్ట్రిషన్, మేజర్ మైనర్ మరమ్మతులకు కేటాయించాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి -పోర్టు సీఈవో జి జె రావు.



**ముత్తుకూరు, మార్చి 8 (మేజర్ న్యూస్ )**అదానికృష్ణపట్నం పోర్టులో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జి జె రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు .ఐక్యరాజ్యసమితి 1975వ సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ప్రారంభించింది. ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేశారు. ఆ పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవని ఆయన తెలిపారు.స్వాతంత్రం వచ్చినప్పుడు 9 శాతంగా ఉన్న మహిళా అక్షరాస్యత, ప్రస్తుతం 77 శాతానికి చేరు కుందని తెలిపారు.అలాగే అన్ని రంగాల్లో మహిళలు అత్యున్నత ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతూ మహిళా ఆర్థిక అభివృద్ధికి వారు మంచి బాటలు వేసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మహిళ పాత్ర చాలా కీలక మైనదని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తున్న మహిళలకు వందనం అంటూ సీఈఓ మహిళ సేవలను ప్రసంసించినారు .రాబోవు రోజుల్లోనూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ దేశాభివృద్ధికి పాటుపడతారని ఆయన ఆకాంక్షించారు. ముందుగా ఆదాని కృష్ణపట్నం పోర్టు మహిళ ఉద్యోగులు కార్మికుల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారిచేత కేక్ ని కట్ చేయించారు. మహిళా దినోత్సవ పురస్కరించుకొని మహిళలకు వివిధ విభాగాల్లో ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఉద్యోగులు కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## "రత్నం" లో ఘనంగా సైన్స్ ఫెస్టివల్



**బుచ్చిరెడ్డిపాలెం, మే జర్ న్యూస్:**బుచ్చి పట్టణం లోని స్థానిక గాంధీనగ ర్ లోని రత్నం ఇంగ్లీషు మీడియం స్కూల్ లో గురువారం సైన్స్ ఫెస్టివల్ నిర్వహించారు.నర్సరీ నుండి 10వ తరగతి వర కు గల విద్యార్థులు వివిధ ర కా ల ప్రా జె క్టులతో ఈ ఫెస్టివల్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రైమరీ ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ లాం టి సైన్స్ ఫేర్లు ఎంత గానో దోహదం చేస్తాయని,తద్వారా వారి ప్రతిభను గుర్తించి విద్యాపరంగా వారి భవిష్యత్తుకు దిశ నిర్దేశం చేసి మంచి జ్ఞాన వంతులు గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు వీలు కలుగుతుందన్నారు.కే వలం బుక్ నాలెడ్జ్ కాకుండా ఇలాంటి ప్రయోగాలు చేయించడం తో స్కూలు స్థా యి నుండే వారికి సైన్స్ మీద అవగాహన క లిగి సైంటిస్టులుగా దే శానికి ఉప యోగ పడ తా రని త రచు త మ స్కూల్ లో ఇలాంటి సైన్స్ ఫేర్ లు నిర్వహించ డం జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.ఈ సైన్స్ ఫెస్టివల్ లో ఉపాధ్యాయినులు వై.ఉమామహేశ్వరి,సుజిత,కృప,కల్పన,జబీ న్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకల మర్రిలో ఘనంగా మహాశివరాత్రి ఏర్పాట్లు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం చిలకల మర్రి గ్రామ సమీపానగల మల్లెంకొండేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి ఏడాది మండలంలోని విశేషంగా శివరాత్రి వేడుకను కన్నుల విందుగా నిర్వహిస్తారు. మాజీ మండలాధ్యక్షుడు దొమ్మరాజు సుబ్బరాజు ఆధ్వర్యంలో ఈ ఏడాది శివరాత్రి ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.శివరాత్రి రోజు ఉదయం భక్తులు ఆలయం వద్ద పొంగళ్ళు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం దేవతామూర్తుల కళ్యాణ వేడుక జరగనున్నది. రాత్రికి భారీ అన్నదానం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఆర్ ఎస్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం కడనూతుల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ ప్రొఫెసర్ వి బి చిత్ర, కావలిలో ప్రముఖ లాయర్ అయిన జె. శ్రీదేవి మరియు ప్రముఖ చర్మవ్యాధి వైద్యులు శ్రీరామ్ మధులిక పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ మహిళలకు గల ప్రాముఖ్యతను, ఆవశ్యకతను, వారు చేసే సేవలను వారు ప్రస్తుతం ఉన్నటువంటి పొజిషను గురించి వారు ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. అలాగే మహిళ ప్రస్తుతం ఎదుర్కొంటున్న వంటి సమస్య లను వాటికి గల పరిష్కారాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆర్ వి రమణారెడ్డి, హెచ్ అండ్ ఎస్ హెచ్ ఓ డి డాక్టర్ లక్ష్మీ, మహిళా అధ్యాపకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బిటెక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మలేషియాలో ఇంటర్నషిప్ కు ఆర్ఎస్ఆర్ విద్యార్థులు పయనం.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మలేషియాలో గల ప్రముఖ విశ్వవిద్యాలయము అయినా కెలంటన్ యూనివర్సిటీ మరియు ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల భాగస్వామ్య ఒప్పందములో భాగంగా ఆర్ఎస్ఆర్ విద్యార్థిని విద్యార్థుల బృందం మలేషియాలో ఇంటర్నషిప్ చేయడానికి శుక్రవారం నాడు బయలుదేరుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యార్థులు నెలరోజుల పాటు మలేషియాలోని కేలంటన్ విశ్వవిద్యాలయం నందు కృత్రిమ మేధా మరియు మిషన్ లెర్నింగ్ నందు ఇంటర్న్ షిప్ చేసి ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించెదరని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా విద్య పరిశోధనలో పరస్పర సహకారం అధ్యాపకుల సేవలు పరిశోధనా వసతులు రూపములో పొందవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వీ రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, ప్లేస్మెంట్ అధికారి మహేష్ రెడ్డి, యూనివర్సిటీ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. డి. ముజాహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వైద్యులకు ఘన సన్మానం.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** .గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన బాధ్యత అన్నారు. సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తూ ఎంతో ముందుకు వెళ్తున్నారు అన్నారు. అనంతరం మహిళ దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షారీనా, డాక్టరు రేణుక దేవి , డాక్టర్ ప్రసునా ,నర్సులు విజయ, విజయలక్ష్మి, డాక్టరు చంద్ర హస్, ,సందీప్,సెక్రెటరీ చంద్రశేఖర్,కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,పి.డి. కరిముల్లా, గ్రానైట్ ప్రభాకర్,పోతీరెడ్డి పెంచలయ్య, ముని ప్రసాద్,కుమార్ నాయుడు,కోట వెంకటేశ్వర్లు, మౌలా,సాయి పాల్గొన్నారు.

## 9వ .తేదీ జరిగే సభను విజయవంతం చేయండి.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్**.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదో తేదీన శనివారం సాయంత్రం మూడు గంటలకు నెల్లూరులోని వి ఆర్ సి గ్రౌండ్ నందు జరిగే బహిరంగ సభను బిజెపి కార్యకర్తలు అందరూ విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ కోరారు, ఈ బహిరంగ సభకు మధ్యప్రదేశ్ మాజీ శివరాజ్ సింగ్ చౌహన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బిజెపి పెద్దలు అందరు పాల్గొంటారని, గూడూరు నియోజకవర్గ మరియు తిరుపతి జిల్లా నుండి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు, కేంద్రంలో మరొకసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని, మూడోసారి కూడా నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అవుతారని అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలను అంతం చేయాలని బీజేపీకి అవకాశం ఇవ్వాలని అందుకోసం ఈ బహిరంగ సభలో పెద్దలు ఎన్నికలకు ఏ విధంగా సంసిద్ధమవ్వాలో దిశా నిర్దేశం చేస్తారని ఆయన అన్నారు.

# జగనన్న ని మళ్ళీ ఆశీర్వదించండి



**వరికుంటపాడు మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో మళ్ళీ జగనన్నని ఆదరించి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోరారు. వరికుంటపాడు మండల మహమదాపురం పంచాయతీ పరిధిలోని గొల్లపల్లిసంగం,పాపన్న గారి పల్లి,నాయడుపల్లి గ్రామాలలో గురువారం విజయ సంకల్ప యాత్ర నిర్వహించగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నేనన్నారు. రాష్ట్రంలో గ్రామ సచివాలయలు ఏర్పాటుచేసి వాటి ద్వారా సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు చేరువయ్యేలా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను గమనించి రానున్న ఎన్నికలలో మళ్ళీ జగనన్నని ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మాజీ ఉదయగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు యర్ర ఓబయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ జక్కం శ్రీనివాసులురెడ్డి, మహిళా అధ్యక్షురాలు బత్తిని కొండమ్మ, వైసీపీ నాయకులు ఆవుల మధుసూదన్ రావు, నరసింహ, నాగ శేషయ్య, నాగయ్య, అంబటి రాజేష్, బాబు, రమేష్, రాయవరపు మధు, చెన్నా రాయుడు, చెన్నకేశవులు,సర్పంచులు, ఎంపీటీసీలు,వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో కోకో వాలీబాల్ పోటీలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల పరిధిలోని నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు వారి సౌజన్యంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఈరోజు వాలీబాల్ మరియు కోకో కార్యక్రమాలను సెర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇక ఈ కార్యక్రమంలో వాలీబాల్ టీం మరియు కోకో టీములు మొత్తం నాలుగు టీంలు పాల్గొనగా వాటిల్లో రెండు టీములు గెలుపొందడం జరిగింది మొదటగా వాలీబాల్ విన్నర్స్ షేక్ రసూల్ టీం లీడర్ గా ఆడారు రన్నర్ టీం లీడర్ గా షేక్ ఆశిక్ వ్యవహరించారు కోకో గేమ్ లో విన్నర్ టీం లీడర్ గా లలిత మరియు రన్నర్స్ టీం లీడర్ గా చరిత అండ్ టీం గెలుపొందారు పై గెలుపొందిన వాలీబాల్ టీం సభ్యులకు మరియు కోకో టీం సభ్యులకు మొదటి ప్రైజ్ ను నెల్లూరు ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ జేవి కృష్ణారావు డిప్యూటీ డైరెక్టర్ మొదటి బహుమతిని అందజేశారు అలాగే కోకో విన్నర్స్ టీంకు వింజమూర్ జడ్పిటిసి సభ్యులు జి బాలకృష్ణారెడ్డి గారు మొదటి బహుమతిని అందజేశారు అలాగే రన్నర్స్ వాలీబాల్ టీంకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మాలకొండయ్య అందజేశారు అలాగే కోకో రన్నర్స్ టీంకు సంస్థ అధ్యక్షులు వాగాల శ్రీహరి అందజేశారు పై కార్యక్రమాన్ని మండల కేంద్రంలో వింజమూర్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీటిను జిల్లా నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ ఏ మహేంద్ర రెడ్డి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులలో



యువతులలో ఉత్సాహాన్ని నింపి ఆరోగ్య మరియు ఫిట్నెస్ గా ఉండే విధంగా తయారు చేయాలని తెలియజేయడం జరిగింది ప్రతి యువత శారీరిక శ్రమ మరియు ఆటలు పాటలతో ఉత్సాహంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండాలని ఈ స్పోర్ట్స్ మీటును నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించడం జరిగింది ప్రతి యువత దేశానికి ఫిట్నెస్ గా ఆదర్శంగా ఉండాలని తెలియజేయడమైనది పై కార్యక్రమంలో పాఠశాల పిడి సుమలత మరియు మాచర్ల నెహ్రూ యువ కేంద్ర వింజమూరు బ్లాక్ లెవెల్ వాలంటరీస్ షేక్ ఇబ్రహీంమరియు కొండాపురం వాలంటరీస్ షరీఫ్వాజరయ్యారు

# శివాలయానికి ఎమ్మెల్యే లక్షవిరాళం





## -అనారోగ్యబాధితుడికి 30వేలు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో శుక్రవారం శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఒక లక్షరూపాయల విరాళం అందజేశారు. ఆయన గురువారం ఆత్మకూరులోని తమ కార్యాలయంలో శివరాత్రి ఉత్సవ నిర్వాహకసభ్యులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, తాళ్ళూరు చంద్రశేఖర్ తదితరులకు ఈ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మండలంలోని అప్పారావుపాళెంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి తనవంతు స్వంత నిధులు 30వేల రూపాయలను అందజేశారు. ఆగ్రామంలో ధన్యాసి ఆనంద్ పక్షవాతంతో బాధపడుతుండగా ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న విషయాన్ని అదే గ్రామానికి చెందిన మండల జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే స్పందించిన విక్రమ్‌రెడ్డి 30వేల రూపాయల ఆర్థికసాయమందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మండల జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్రనాయుడు,మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్‌జమీర్‌బాషా, కొండా వెంకటేశ్వర్లు, అప్పారావుపాళెం వైసిపి నాయకుడు చంద్రా హజరత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు పట్టివేత.

గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ గూడూరు రెండో పట్టణం లోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న ఉషా కూల్ డ్రింక్ షాప్ లో 152 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని , దుకాణ యజమాని నీ అరెస్ట్ చేశామని గూడూరు ఎస్ఇబి సిఐ రమేష్ పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టణంలోని ఎస్ఇబి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ.బి డి.టి.ఎఫ్ ఎస్. ఐ విజయకుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సీనియర్ ఇంటర్ పరిక్షలు - 879మంది హాజరు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో గురువారం ఇంటర్మీడియట్ ద్వితియసంవత్సర విద్యార్థులకు పబ్లిక్‌పరిక్షలు ఎలాంటి అవాంఛనీయసంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని శ్రీ షిరిడిసాయిరామ్ జూనియర్ కాలేజి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి, బిఎస్‌ఆర్ జూనియర్‌కాలేజి, ప్రియదర్శిని జూనియర్ కాలేజిల్లో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురువారం మొత్తం 910మంది విద్యార్థులకుగాను 879మంది హాజరుకాగా 31మంది గైర్హాజరయ్యారు. శ్రీషిరిడిసాయిరామ్ కాలేజిలో 239మందికిగాను236మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా కె.పెంచలయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.శిరీష వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజిలో 176మందికిగాను 166మంది హాజరయ్యారు.అక్కడ చీఫ్‌గా ఐ.లవకుమార్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా జాన్‌లు వ్యవహరించారు. ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో 265మందికిగాను 249మంది హాజరుకాగా ఇక్కడ చీఫ్‌గా పి.లక్ష్మిరెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆపీసర్‌గా రాజారామ్‌రెడ్డి వ్యవహరించారు. బిఎస్‌ఆర్ కాలేజిలో 230మందికిగాను 228మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా ఎం.నిరంజన్‌కుమార్, డిపార్ట్‌మెంట్ ఆపీసర్‌గా ఎం.వి.చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్‌ఐ ముత్యాలరావు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## ఆత్మకూరు తాగునీటిని నారంపేట పార్కుకు తరలించబూనడం విడ్డూరం -సిపిఎం నేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణప్రజలకు అందించే తాగునీటిని నారంపేట వద్ద పారిశ్రామిక పార్కుకు తరలించే నిర్ణయం, ప్రతిపాదన అత్యంత విడ్డూరం, అప్రజాస్వామికమని స్థానిక సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు తదితరులు పేర్కొన్నారు. ఇటీవల ఈఅంశం మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానానికి పెట్టిన విషయం, కొందరు కౌన్సిలర్లు వ్యతిరేకించడం తెల్సిందే. ఈవిషయమై గురువారం సిపిఎం నాయకులు మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లాకు ఒక వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరుప్రజలకు సోమశిల ప్రాజెక్టువద్దనుండి సరఫరా చేస్తున్నారని, ఆనీరు కూడా చాలనందున రెండురోజులకొదపా ఇస్తున్నారని, అలాంటి పరిస్థితిలో ఈనీటిని కొంతమేరకు ఆత్మకూరు మండలంలోని నారంపేటవద్ద పారిశ్రామిక పార్కుకు తరలించబూనడం అత్యంత విడ్డూరంగా ఉందని, ప్రజలనోటికాడ నీటిని తరలిస్తారా, ఇక్కడి ప్రజలను ఇబ్బందిపెడతారా అని వారు ప్రశ్నించారు. ఈనిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని, ఈనిర్ణయానికి ప్రజామోదం లేనందున జిల్లా కలెక్టర్ చొరవతీసుకొని ఆత్మకూరు తాగునీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నారంపేట పారిశ్రామిక పార్కువద్ద అవసరమైన నీటికోసం ప్రత్యేక వనరులు ఏర్పాటు చేసుకోవాలేకానీ ఆత్మకూరు ప్రజల తాగునీటిని తరలించాలనుకోవడం అనాలోచిత నిర్ణయమని వారు పేర్కొన్నారు. నీటితరలింపు తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు జి.లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిక్షల మెటీరియల్ పంపిణీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 10వతరగతి విద్యార్థులకు గురువారం శ్రీకృష్ణసేవాసమితి ఆధ్వర్యంలో పరిక్షల మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పరిక్షలు రాసేందుకు అవసరమైన ప్యాడ్‌లు, జామెంట్రీబాక్సులు, పేనాలు, పెన్సిళ్ళు, స్కేళ్ళు, తదితరాలను వారు విద్యార్థులకు పంపిణీ చేశారు. తమవంతుగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ పంపిణీ జరిగిందని, ఈదపా టెన్త్‌లో ప్రధమ,ద్వితియ,తృతియ స్థానాలు పొందే విద్యార్థులకు నగదు బహుమతులు కూడా అందజేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీకృష్ణసేవాసమితి సభ్యులు గుర్రం నాగేశ్వరరావు, కటారి సుధాకర్, చీర్ల మస్తానయ్య, పాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, ఎం.వెంకటేశ్వర్లు, సీతారామరాజు పాల్గొన్నారు.

# మహిళాదినోత్సవ స్ఫూర్తితో మరింత సాధికారిత సాధించుకోవాలి











## ఆత్మకూరులో కోలాహలంగా కార్యక్రమం -సిడిపివో సునీలత

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు మరింతగా పురోగతి, సాధికారిత, అభ్యదయం సాధించుకోవాలని, సాధించుకుందామని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పిలుపునిచ్చారు. అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సునీలత ఆధ్వర్యంలో అత్యంత కోలాహలంగా వివిద కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలను ఎంపికచేసి బహుమతీప్రధానం గావించారు. సూపర్‌వైజర్ ఎన్.కె.నారాయణమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి,షకీలాలను ప్రోత్సహిస్తూ శాలువాలు, పూలమాలలతో సునీలత ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సిడిపివో సునీలత ప్రసంగిస్తూ మహిళా సాధికారిత కోసం ప్రభుత్వాలు విద్య,వైద్యం,ఉద్యోగం తదితర అన్ని అంశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడంతోపాటు రక్షణకోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని, స్థానిక సంస్థలపాలనలో 50శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని, సమాజంలోని అన్నివర్గాల మహిళలు వీటన్నింటిని అందిపుచ్చుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగాలని, అన్నివిదాలా రాణించాలని, ప్రధానంగా మన మహిళాశాఖ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలకు అన్నిఅంశాల పట్ల అవగాహన పెంపొందించి చైతన్యపరచాలని సునీలత కోరారు. ఈ మహిళాదినోత్సవ స్ఫూర్తితో మరింతగా అన్ని రంగాల్లో రాణించాలని, సర్వసమానత్వం సాధించాలని, ఆదిశగా మనమంతా పయనిద్దామని సునీలత పేర్కొన్నారు. ఈసందర్భంగా కార్యాలయంలో రంగురంగుల రంగవల్లులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.రాధ మహిళాదినోత్సవ ప్రోత్సాహకంగా సిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, విజయలక్ష్మి, రమాదేవి, సురేఖ, సుబ్బరత్నమ్మ, కార్యాలయ సిబ్బంది కరీమా, జ్యోతిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం,చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలనుండి అభివృద్ధివైపు మహిళలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో గతంలో ఉన్న ఆంక్షలు క్రమీణా తొలిగిపోతూ మహిళలు అభివృద్ధి వైపు పయనిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో మండల న్యాయసేవాఅధికారసంఘం ఆధ్వర్యంలో సీనియర్‌సివిల్‌జడ్జి రాజేష్ పర్యవేక్షణలో ప్రత్యేక న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. సదస్సుకు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిడిపివో సునీలత, సీనియర్ న్యాయవాది ఎల్.వి.రమణయ్య, బార్‌అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్ శిరాజుద్దీన్, షేక్ రసూల్ ప్రసంగిస్తూ గతంలో మహిళలకు అనేక ఆంక్షలు అడ్డుగా ఉంటూ వివక్షతకు గురవుతూ కట్టుబాట్లుతో ముందుకు సాగలేని పరిస్థితి, ఇళ్ళకే పరిమితమయ్యే పరిస్థితి ఉండేదని, నేడు పరిస్థితుల్లో చాలావరకు మార్పువచ్చి అన్నిరంగాల్లో మహిళలు దూసుకెళుతున్నారని వారు పేర్కొన్నారు. గతంలో చదువుకు దూరంగా ఉన్న మహిళలకు అనేకానేక విద్యావకాశాలు లబించాయని, ఉన్నత విద్య,నాణ్యమైన విద్యతో మహిళలు రాణిస్తున్నారని, డిగ్రీ చదివిని మహిళల్లోకూడా 52.8శాతంమంది అభివృద్ధి చెందారని వివరించారు. నేలనుండి నింగి వరకు అన్ని రంగాల్లో మహిళలు అధిరోహణలో ఉన్నారని, అన్ని సంస్థల్లో 50శాతం ఉద్యోగులు పొందగలుగుతున్నారని, రాజకీయాల్లో కూడా మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారని , అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొంటూ మహిళలకు ప్రోత్సాహకరంగా, స్ఫూర్తిదాయకంగా అనేక కార్యక్రమాలు ఉండడంతోపాటు రక్షణకోసం ప్రత్యేక చట్టాలుకూడా ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, విజయలక్ష్మి, రమాదేవి, సురేఖ, సుబ్బరత్నమ్మ, కార్యాలయ ఉద్యోగినిలు కరీమా, జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు, కోర్టు ఉద్యోగిని పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ఉప ఎన్నికలు సందర్భంగా కేంద్ర భద్రతా బలగాలతో కవాతు నాయుడుపేటలో పురవీధులలో సీఐ శ్రీనివాసన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు కవాతు.





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లో సాధారణ ఉప ఎన్నికలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలను పంపించడంతో గురువారం నాయుడుపేట పట్టణంలో నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. రాబోవు సాధారణ ఎన్నికలలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యల గురించి ఈ కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు పోటీ చేస్తున్న సందర్భంలో ప్రజలు తమ యొక్క ఓటు హక్కును ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీనివాసరెడ్డి తెలియచేశారు. నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి పట్టణ పురవీధులలో బలగాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు సాధారణంగా జరగడానికి ఈ భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాస రెడ్డి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎంఆర్ లో ఘనంగా రెడ్ కలర్,ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు.





**చిట్టమూరు మేజర్ న్యూస్**చిట్టమూరు మండలం కొత్తగుంటలోని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల్లో రెడ్ కలర్ మరియు ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ ఎరుపు రంగు (ఏకవర్ణ) దుస్తులతో హాజరయ్యారు. పాఠశాల ఆవరణాన్ని ఎరుపు రంగు బెలూన్లు,రంగురంగుల తోరణాలతో అలంకరించారు.విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాషన్ డ్రెస్సులతో క్యాట్ వాక్ లు,నృత్యాలు,నాటికలు ప్రదర్శించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినిలు మహిళా వేషధారణలలో చేపట్టిన పలు కార్యక్రమాలుతో అలరించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలు,పూలమాలలతో సన్మానించి, సత్కరించారు.టిఎంఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ తంబిరెడ్డి విజయలక్ష్మిని మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ కె రహంతుల్లా, మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# విన్నమాల కూడలి వద్ద అండర్ పాస్ నిర్మించాలని గ్రామస్తుల నిరసన.

## నాయుడుపేట జాతీయ రహదారి సమీపంలోని విన్నమాల కూడలి వద్ద అండర్ పాస్ నిర్మించాలని గ్రామస్తులకు మద్దతు తెలిపిన కిలివేటి సంజీవయ్య.



**తిరుపతి జిల్లా నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట జాతీయ రహదారి వద్ద గల విన్నమాల గ్రామానికి అండర్ పాస్ నిర్మించాలని విన్నమాల గ్రామస్తులు గురువారం జాతీయ రహదారి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయుడుపేట పట్టణంలో డివిజనల్ ఉప ఖజానా కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం విన్నమాల విజయ్ శేఖర్ రెడ్డి ద్వారా గ్రామస్తుల నిరసన కార్యక్రమం గురించి తెలుసుకున్న సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య విన్నమాల గ్రామానికి చేరుకుని నిరసన తెలియజేస్తున్న వారికి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ జాతీయ రహదారుల సంస్థ అధికారులతో మాట్లాడి విన్నమాల గ్రామస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న గ్రామాలకు విధిగా అండర్ పాస్ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, వేణుంబాక విజయ శేఖర్ రెడ్డి మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# డివిజనల్ ఉప ఖజానా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





## కోటి ఎనిమిది లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన డివిజనల్ ఉప ఖజానా భవనం ప్రారంభోత్సవములో నాయకులు అధికారులుప్రారంభోత్సవములో నాయకులు అధికారులు

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం మున్సిపల్ పరిధి లో కోటి ఎనిమిది లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన డివిజనల్ ఉప ఖజానా కార్యాలయాన్ని నాయకులు, అధికారులతో కలిసి గురువారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి లను సమపాళ్లలో అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింపజేస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరొకసారి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయకులు కలికి మాధవరెడ్డి, వేణుంబాక లక్ష్మీ నారాయణ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటక్రిష్ణ రెడ్డి, నాయుడుపేట పట్టణ జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, స్థానిక కౌన్సిలర్ రాయపు సరిత, పట్టణ కౌన్సిలర్లు షేక్ షబ్బీర్ ధారా రవి, నాగార్జున మరియు పేర్నాటి రాహుల్ మొదలగు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీ.ప్రతి మహిళ చైతన్య స్ఫూర్తితో అడుగేయాలి.

## నారీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు:ఎంపీటీసీ ఆరూరు భార్గవి.



**చిట్టమూరు మేజర్ న్యూస్**మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీయేనని చిట్టమూరు మండలం ఆరూరు ఎంపీటీసీ సభ్యురాలు ఆరూరు భార్గవి పేర్కొన్నారు.నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవమే లక్ష్యంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, మహిళలు ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి సాధించేలా చంద్రబాబు నాయుడు మహిళల భవిష్యత్తుకు, సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేశారన్నారు.1996లోనే మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతూ నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిహక్కు కల్పిస్తే,దీపం పథకం ద్వారా సిలిండర్లు,ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా సంఘాలు,పలు పథకాలను ప్రవేశపెట్టి చంద్రబాబు మహిళలను ప్రోత్సహించారన్నారు.తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో మహిళల అభివృద్ధికి పథకాల రూపకల్పన చేపట్టి,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించారన్న ఆమె సూపర్ సిక్స్ పథకాలతో స్త్రీ పక్షపాతి పార్టీగా అందరి జీవితాల్లో వెలుగులు నిండనున్నాయన్నారు.తెలుగుదేశం పార్టీలోనే మహిళలకు సముచిత స్థానం ఉంటుందని,ప్రతి మహిళ చైతన్య స్ఫూర్తితో అడుగేసి అభివృద్ధి సాధించాలన్నారు.

### కృష్ణపట్నం శివాలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు.



**ముత్తుకూరు మార్చి 8 (మేజర్ న్యూస్)** ప్రాచీన కాలం నాటి శివాలయం అయినటువంటి కృష్ణపట్నం గ్రామంలో గల కామాక్షి దేవి సమేత మనుమ సిద్దేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినాయి. గురువారం నాటికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి రంగులు వేయడం, దీపాలంకరణ ,పార్కింగ్, అన్నదానం కార్యక్రమానికి ఏర్పాట్లు, భక్తులు దర్శనం కోసం తగిన క్యూ ఏర్పాటు చేయడం, తీర్థప్రసాదాలు పంపిణీ ఏర్పాటులు, భజన కార్యక్రమాలు తదితరు ఏర్పాటు జరిగి ఉన్నాయి. ఆలయ అధికారి కోవూరు జనార్దన్ రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పించి ఉన్నారు. శుక్రవారం నుంచి వరుసగా మూడు రోజులపాటు శివరాత్రి వేడుకలు జరుగుతాయని ఈవో తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సాగుతుందన్నారు. గ్రామస్తులు సహకారం అందించాలని కోరారు

### ఆత్మకూరులో పలువురు వైసిపిలో చేరిక



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 12వవార్డులో పలువురు తెలుగుదేశంకు చెందిన వారు గురువారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. 12వవార్డు తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు పేమల వెంకటసుబ్బమ్మ తన అనుచరులతో వైసిపిలో చేరారు. వారికి పార్టీకండువాలు వేసిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తుండడాన్ని చూసి ఆకర్షితులమై తాము వైసిపిలో చేరామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మండల జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్‌బాషా, కలామ్, పలువురు కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలంగి నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే -కిలివేటి

**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-** దొరవారిసత్రం మండలం వెదురుపట్టు పంచాయతీ పరిధిలోని దుప్పల వారి కండ్రిగ కాలనీ వెదురు పట్టు నందు చెంబెడు ఆర్%ఌ%బి రోడ్డు నుండి తుంగమడుగు మీదుగా కాలంగి నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులకు గురువారం సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి, మరియు దొరవారిసత్రం మండల వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్ రెడ్డి,వేదురుపట్టు సర్పంచ్ మధు సూదన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం అంచనా విలువ 2కోట్ల 30 లక్షల రూపాయలు. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన గ్రామాలకలయిక సౌకర్యం కలుగుతుంది. అలాగే ముఖ్యంగా ఈ గ్రామాల్లో ఉన్నటువంటి 500 మంది పైచిలుకు రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలకు అనువుగా సులభతరంగా ఉంటుందని తెలియజేశారు.గ్రామ ప్రజలందరూ ఈ యొక్క బ్రిడ్జ్ వలన సులభతరంగా తక్కువ దూరాలతో పట్టణాలకు చేరుకోవచ్చని తెలియజేశారు ఇక్కడ నుంచి శ్రీకాళహస్తి 15 కిలోమీటర్లు అలాగే సూళ్లూరుపేటకు 15 కిలోమీటర్లు ఉంటుందని తెలియజేశారు.గతంలో గ్రామాలకు మధ్య కలయిక లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాగే రైతులు వ్యవసాయం నిమిత్తం ఎరువులు కావచ్చు పండిన పంటలను ఎగుమతులు చేయాలన్నా చాలా ఇబ్బందులు పడ్డారని ఉన్నటువంటి రైతులు గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఎన్నో ఏళ్ల



కల ఇవాళ నెరవేరినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అలాగే సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గ్రామంలోని ప్రజలందరూ సంతోషంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో
దొరవారిసత్రం మండల వైసీపీ పార్టీ కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసరెడ్డి, శుద్ధమడుగు తాగాలి సుధాకర్ రెడ్డి, వెదరపట్టు పంచాయతీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, దొరవారిసత్రం మండలం జడ్పిటిసి రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు దువ్వూరు శ్రీనివాసరెడ్డి , దొరవారిసత్రం మండలం నాయకులు వెదురుపట్టు పంచాయతీ పంచాయతీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి, మహిళల సంపూర్ణ సాధికారతే సీఎం జగనన్న లక్ష్యం -రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

**మహిళా పక్షపాతి సీఎం జగనన్న**

**మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలుు రూరల్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**మహిళలకు మంచి చేసే సీఎం జగనన్న, రూరల్ అభ్యర్థిగా తనను, లోకసభ అభ్యర్థిగా విజయ సాయి రెడ్డిని మహిళలందరూ ఆశీర్వదించాలి -వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆదాల**

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి, మహిళల సంపూర్ణ సాధికారతే లక్ష్యంగా సీఎం జగనన్న సుపరిపాలన సాగిస్తున్నారని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. మహిళలు అన్ని రంగాలలో సంపూర్ణ సాధికారత సాధించినప్పుడే వారి కుటుంబంతో పాటు రాష్ట్ర, దేశ అభివృద్ధి కూడా గణనీయంగా పెరగడం సాధ్యమవుతుందని, ఈ అంశాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ లో మహిళా సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, సంక్షేమం పథకాల లబ్ధిలోనే కాకుండా, 50 శాతం నామినేటెడ్ పదవుల్లో కూడా మహిళలకు అవకాశం కల్పించిన గొప్ప నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని నెల్లూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో మహిళ బాధ్యతగా వ్యవహరించడంపట్లే పురుషులందరూ సమాజంలో వివిధరంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిల్ల గౌరీ అధ్యక్షతన, ఆ డివిజన్ ఇన్చార్జీలు మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, పుల్లూరు చంద్రమౌళి, షేక్ బాబుల ఆధ్వర్యంలో నెల్లూరు నగర వైస్సార్సీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, 27వ డివిజన్ ఇన్చార్జ్ సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి సహకారంతో జ్యోతి నగర్ 6వ వీధిలో మహిళ దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదాల ప్రభాకర్ రెడ్డికి కార్యక్రమానికి హాజరైన మహిళాలు కృతజ్ఞతలు తెలిపారు.

**నా భర్త ప్రాణాన్ని కాపాడిన జగనన్న ఆరోగ్యశ్రీ కార్డు కారంపూడి రాధా**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ మోతి నగర్ లో ఏర్పాటుచేసిన మహిళా దీవెన కార్యక్రమానికి హాజరైన స్థానిక మహిళ కారంపూడి రాధా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ కుటుంబ సభ్యులు జీవితాంతం రుణపడి ఉంటామని, జగనన్న రుణం ఏమిచ్చినా తీసుకోలేమని చెప్పారు. దాదాపు 8, 9 లక్షల రూపాయలు విలువైన కార్పొరేట్ వైద్యాన్ని జగనన్న ప్రవేశపెట్టిన 25 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితంగా పొందామని తెలిపారు. ఇటువంటి మంచి పనులు చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి మహిళలందరూ అండగా ఉండాలని, తన కుటుంబానికి జరిగిన మేలును వివరిస్తూ కార్యక్రమానికి హాజరైన ప్రతి మహిళకు విజ్ఞప్తి చేశారు.

**దిశ చట్టం మనోధైర్యాన్ని ఇచ్చింది- చెరుకూరు శ్రావణి**



పిల్లల కూర్చొని ఎప్పుడూ ఇబ్బంది పడుతూ అనేక వేదన, ఆవేదన, భయాందోళనలతో శతమాత ముద్దు జీవితాన్ని అభ్యంతరంగా ముగిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన దిశా చట్టం మహిళలకుగొప్ప వరంగా మారిందని చెరుకూరు శ్రావణి అనే మహిళ పేర్కొన్నారు. నేడు దిశాచట్టం ద్వారా అన్ని రంగాలలోని మహిళలు ధైర్యంగా గర్వంగా తమ జీవన ప్రమాణాలను కొనసాగిస్తున్నారని, మహిళల తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు వివరించారు. . ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ జ్యోతి నగర్ లో నిర్వహించిన మహిళా దీవెన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వైఎస్ఆర్సీపీ కార్యదర్శి, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఏసునాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, మండల వైస్సార్సీపీ అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి తదితరులు కార్యక్రమానికి విచ్చేసిన వందలాది మహిళల ఉద్దేశించి ప్రసంగించి, మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు యాకసిరి వాసంతి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, టీఎల్ఎఫ్ అధ్యక్షులు నందూరి హరితరెడ్డి, ముంగమూరు భార్గవిరెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, నగర వైసిపి ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మోయల్ల సురేష్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు యాకసిరి రంజిత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, స్వర్ణ జీవన్ ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు కొండా సాయిరెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, దాసరి రాజేష్, రొంపిచర్ల సుబ్బారెడ్డి, పామూరు మస్తాన్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున రెడ్డి, ఆర్ అమర్నాథ్, మైపాడు అల్లా బక్షు, రమణరాజు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

# జగన్ 5ఏళ్ల పాలన లో బీసీలు బానిసలుగా, బాధితులుగా మిగిలిపోయారు.

**-స్థానిక సంస్థల రిజర్వేషన్లు కుదించి 16860 మంది బీసీ లను రాజ్యాంగ బద్ధ పదవులకు దూరం చేసిన పాపం వైసీపీ ది.**

**-బీసీ డిక్లరేషన్ తర్వాత వైసీపీ దిక్కుతోచని స్థితిలో పడింది. భయాందోళనలకు గురి అవుతోంది.**

**-బీసీ భవన్ లను నిర్మించలేని అసమర్థ బీసీ మంత్రులు బీసీ సంక్షేమం పై టిడిపి నేతలను చర్చ కు పిలవడం హాస్యాస్పదం.**

**-టిడిపి ను విమర్శించడం తప్ప బీసీ లకు ఏం చేశారో వైసీపీ నేతలు చెప్పలేక పోతున్నారు.**

**- బీద రవిచంద్ర, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి.**



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** వైసిపి నుండి ఎలాంటి ఆదరణ లేక సంక్షేమం, అభివృద్ధి అందక బీసీ ల బ్రతుకులు చితికి పోయాయి. మాకు దిక్కెవరని బీసీ లు ఎదురు చూస్తున్న సమయం లో చంద్రబాబు బీసీ డిక్లరేషన్ ప్రకటించారు.నాడు – నేడు – రేపు బీసీ ల సంక్షేమం, అభివృద్ధి కి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. బీసీ లకు అండగా ఉంటామని ప్రకటించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు.బిసి ల పేరు ఎత్తే హక్కు వైసీపీ నేతలకు లేదు. బిసి లంటే వైసీపీ దృష్టిలో ఓటు బ్యాంక్ మాత్రమే. బీసీ ల సంక్షేమం, అభ్యున్నతి పట్ల వైసీపీ కి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు.బీసీ లను బానిసలు గా, బాధితులు గా మార్చింది వైసీపీ ప్రభుత్వమే. 5 ఏళ్ళ వైసీపీ పాలన లో బీసీ లకు ఒక్క మేలు కూడా జరగలేదు.చేయంది చేసినట్టు... ఇవ్వంది ఇచ్చినట్టు భ్రమ కల్పించడం లో జగన్ దిట్ట. జగన్ చెబుతున్న బీసీ సంక్షేమం, అభివృద్ధి సాక్షి పత్రిక మొదటి పేజీ ప్రకటనల(యాడ్స్) వద్దే ఆగిపోయింది. 5 ఏళ్ల వైసీపీ పాలన లో ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్ లు బీసీ భవన్ ఎందుకు నిర్మించ లేకపోయారు? సీనియర్ నేత గా చెప్పుకునే బొత్స సత్యనారాయణ విజయనగరంలో ఎందుకు బిసి భవన్ ను నిర్మించలేకపోయారు ? వైజాగ్ లో అమర్నాథ్, నెల్లూరు లో అనిల్, గుంటూరు లో రజినీ, అనంతపురం లో ఉష శ్రీ, శంకర నారాయణ, ఉదయ గోదావరి జిల్లాలో సుభాష్ చంద్రబోస్, వేణు గోపాల కృష్ణ, కారుమూరి నాగేశ్వర రావు కృష్ణా జిల్లాలో జోగి రమేష్ .... ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్కరు బీసీ భవన్ ను నిర్మించలేక పోయారు.సజ్జలకు గుమస్తా ల వలె, ధనుంజయ రెడ్డి కి సెక్రటరీ ల వలె వ్యవహరించమని మీ మంత్రి తెలియచేశారు. బీసీ ల సంక్షేమం అభివృద్ధి కోసం మంత్రులు ఏనాడూ ప్రయత్నం చేసింది లేదు.బీసీ భవన్ లు నిర్మించలేని మంత్రులు, ఎమ్మెల్యే లు బీసీ సంక్షేమం పై చర్చకు తెలుగుదేశం పార్టీ నేతలను పిలవడం హాస్యాస్పదం.బీసీ భవన్ కు నెల్లూరు లో స్థలం కేటాయించి, పనులు ప్రారంభించి ఇస్తే మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనిల్ శిలా ఫలకాలను ధ్వంసం చేసి చేతులు దులుపుకున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ లను ప్రవేశ పెట్టింది ఎన్టీఆర్, చంద్రబాబు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, జెడ్పీ చైర్మన్.... ఇలా వేలాది మంది బలహీన వర్గాలకు నాయకత్వం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ ది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ లను 34 నుండి 24 శాతం కు వైసీపీ ప్రభుత్వం కుదించడం ద్వారా 16860 పదవులను బీసీ లు కోల్పోయారు. బీసీ ల గొంతు కోసింది వైసీపీ ప్రభుత్వం.139 కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పలకు పోతున్న వైసీపీ ప్రభుత్వం వాటికి కేటాయించిన నిధుల వివరాలు, బీసీ లకు జరిగిన లబ్ది ఏమిటో బహిరంగపరచాలి.5 ఏళ్లలో 7 లక్షల కోట్ల బడ్జెట్ లో సంక్షేమ రంగానికి కేటాయించిన 3 లక్షల కోట్ల బడ్జెట్ లో సగానికి పైగా నిధులను బీసీ ల కోసం కేటాయించిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది. ఆదరణ తో సహా 30 బీసీ పథకాలను రద్దు చేసిన పాపం వైసీపీ ది. గూడూరు నియోజక వర్గం మొత్తంలో ఒక్క బీసీ కి అవకాశం దక్కలేదు.46 మండలాల నెల్లూరు జిల్లాలో జెడ్పీటీసీ లుగా 13 మంది బీసీ లకు అవకాశాలు లభించగా, వైసీపీ బీసీ రిజర్వేషన్ లు కుదించిన కారణం గా 6 మంది మాత్రమే అవకాశాలు పొందారు. మిగిలిన 7 మంది బీసీ లకు పదవులు దూరం కావడానికి కారణం వైసీపీ కాదా?

బీద.మస్తాన్ రావుకి,ఆర్ . క్రిష్ణయ్య కు రాజ్యసభ, అనిల్ కి మంత్రి పదవి వచ్చాయి. ఈ పదవుల వల్ల బీసీ లకు ఒరిగిందేమీ లేదు. బీసీ వర్గాలు వైసీపీ ప్రభుత్వంలో మాట్లాడగలిగే పరిస్థితి ఏ మాత్రం లేదు.డిప్యూటీ సీఎం, మంత్రులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే లు, ఎంపీ లు గా పదవుల్లో ఉన్న వైసీపీ బీసీ నేతలు జిల్లాకొక బీసీ భవన్ కట్టించలేని దుస్థితిలో ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్రాన్ని రక్షించండి.

**శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి పిలుపు.**



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** గత ఐదు సంవత్సరములుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనతో అభివృద్ధిలో 25 సంవత్సరములు వెనుకబడిపోయిన ఆంధ్ర రాష్ట్రాన్ని రక్షించాలంటే రాబోవు ఎన్నికలలో దార్శినికుడు, నిత్య శ్రామికుడు అయిన నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని మాజీ నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు గురువారం జరిగిన సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నెలవల విజయశ్రీ పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధిని వదిలేసి అప్పుల కుప్పగా మార్చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకుంటూ కల్లిబొల్లి కబుర్లతో మరొక్కసారి ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. తాము పోటీ చేసిన వివిధ స్థాయిలలో ఎన్నడూ ఓటమి ఎరుగని నెలవల కుటుంబం నుంచి వచ్చిన నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శిరసనంభేటీ విజయభాస్కర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రెటరీ వేనాటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ భూములను అమ్మడమే కాక చివరకు రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టాడని విమర్శించారు. మాజీ జడ్పిటిసి పేరంశెట్టి శ్రీరాంప్రసాద్ మాట్లాడుతూ విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రం నేడు అప్పుల కుప్పగా తయారై రాష్ట్రంలోని ప్రతి తలకు రెండు లక్షల రూపాయలు అప్పు మిగిల్చారని ఆవేదన వ్యక్తపరిచారు. కనుక రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తనకు టికెట్ కేటాయించిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లకు మరియు తనకోసం శ్రమించిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా భవిష్య తరాలకు అభివృద్ధి ఫలాలు అందాలంటే నారా చంద్రబాబు నాయుడు ని గెలిపించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నెలవల విజయ శ్రీ, శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి, వేనాటి సతీష్ రెడ్డి, గూడూరు సుధీర్ రెడ్డి, పేరంశెట్టి శ్రీరాంప్రసాద్, మాజీ ఎంపీపీ తుపాకుల కన్నెమ్మ, అవధానం సుధీర్, గోను చెంచురత్నం మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థి నెలవల విజయశ్రీ పరిచయ వేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు శ్రీ అభయ అనుగ్రహ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్ ):**స్వర్ణముఖి నది తీరాన తిమ్మాజీ కండ్రిక వద్ద వెలసి ఉన్న శ్రీ అభయ అనుగ్రహ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి పండుగ సందర్భంగా గురువారం అత్యంత వైభవంగా శివరాత్రి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. శ్రీ అభయ అనుగ్రహ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన క్షేత్రపాలుకునిగా నెలకొని ఉన్న శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీన ఉదయం 7.30 గంటలకు రుద్రాభిషేకం,రాత్రి 10 గంటల నుంచి మహాన్యాస పారాయణం రాత్రి 12 గంటలకు లింగోద్భవం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు.9వ తేదీన ఉదయం 8గంటలకు స్వామి వారి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. అనంతరం అన్న ప్రసాదం జరుగుతుందన్నారు. భక్తులు అధిక పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## ఓటరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తున్నాం

**- అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్**



**నెల్లూరు, (కలెక్టరేట్) మేజర్ న్యూస్**ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యల వలన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతుందని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. కలెక్టరేట్ లోని తన ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఫామ్స్ అన్ని జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తున్నారన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన ఓటరు జాబితాలోని అభ్యంతరాలను వెంటనే పరిష్కరించి వారికి తెలియజేస్తున్నామన్నారు.

ఇప్పటివరకు జిల్లాలో 19,20,682 మంది ఓటర్లుగా నమోదయి ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల పరిధిలోని 2317 పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో బి ఎల్ వోలు, సూపర్వైజర్ లను నియమించినట్లు చెప్పారు. 211 ఫామ్ 6లు, 596 ఫామ్–7లు, 172 ఫామ్ 8 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ బూత్ లెవెల్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కావలి నియోజకవర్గం లో పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, కందుకూరు నియోజకవర్గం లో ఒక లోకేషన్ మార్పుకు సంబంధించిన వివరాలను పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాపై పత్రికల్లో వచ్చిన పలు కథనాలపై సంబంధిత ఈఆర్వోల ద్వారా పరిష్కారానికి చేపట్టిన చర్యలపై నివేదిక చెప్పించుకుని ఎన్నికల కమిషన్ కు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైఎస్ఆర్సీపీకి చెందిన సి నారాయణ, టిడిపికి చెందిన రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, బీఎస్పీ నుంచి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ప్రధాన పాత్ర పోషించాలి



## - విపిఆర్ దంపతులు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో ప్రతి రంగంలో మహిళలు ప్రధాన పాత్ర పోషించాల్సి ఉందని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేమిరెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంట్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాలని అన్నారు. మహిళలు కేవలం ఒక విభాగానికే పరిమితం కాదని, అంతరిక్షంలోకి రాకెట్లను పంపే స్థాయికి చేరుకోవడం సాధారణ విషయమన్నారు. మహిళా సాధికారత రావాలంటే సమాజం ఆలోచనా విధానంలో మార్పుతోనే సాధ్యమన్నారు. మార్పు ప్రతి ఇంటి నుంచి రావాలని వారు ఆకాంక్షించారు.

# జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి**

**సంజీవయ్య చేతుల మీదుగా**

**8 కోట్ల 38 లక్షల రూపాయలు**

**రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్** జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదగా 8 కోట్ల 38 లక్షల రూపాయలు రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఓజిలి మండలంలోని చిలమాను చేను హరిజన కాలనీలో ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఓజిలి మండలంలోని కర్రబల్లోలు ఆర్%డ% బి రోడ్డు నుండి బట్లకనుపూరు , భువనగిరి పాలెం మీదుగా అయ్యవారిపాలెం రోడ్డు వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులకుఆయన శంకుస్థాపన చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిలమాను చేను, కర్ర బల్లవోలు, బట్ల కనుపూరు, భవనగిరి పాలెం ప్రజలు రోడ్లు లేక అవస్థలు పడుతున్నట్లు నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో రోడ్లు నిర్మించడానికి కృషి చేస్తున్నట్లు ప్రజల కష్టాలు తీర్చేందుకు శంకుస్థాపన చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు .రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.సంక్షేమం అభివృద్ధిని సమపాళ్లలో పరుగులు తీయిస్తున్న జగనన్నకు మళ్లీ సీఎంగా అవకాశం కల్పించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే సాధ్యమని ఎమ్మెల్యే సంజీవయ్య స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. జగనన్న పాలన మళ్లీ వస్తేనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. వలంటీర్, సచివాలయాల వ్యవస్థలు కొనసాగాలన్నా వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించేలా, నేడుదేశానికి దిక్సూచిగా బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యేకిలివేటి సంజీవయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు గడ్డం అరుణారెడ్డి , నాయుడుపేట ఎంపీపీ కె. ధనలక్ష్మి , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.సుమన్ ,రెడ్డి,మండల అధ్యక్షుడు పాదర్తి. హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీలు గుంటమడుగు రఘురామరాజు,సర్పంచులు సాయిరాం చల్లా హంస వేణి, యనమల ఉమామహేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్బాషా ,నాయకులు గుడ్ల వెంకటరెడ్డి, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉచ్చు రు హరినాద్ రెడ్డి, దామోదర్ రాజు, ముమ్మడి సుబ్బారావు యాదవ్, యనమల గురవయ్య, శంకు మహేంద్ర, వేణు రెడ్డి, రామ్మూర్తి రాజు, మురుగేష్, శ్రీనివాసులు, సురేష్ రెడ్డి,నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 20 నుంచి శ్రీ రంగనాథుడి బ్రహ్మోత్సవాలు.





**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభాకృత్ నామ సంవత్సర పాల్గుణ శుద్ధ ఏకాదశి తేదీ: 20-30-2024 బుధవారం నుండి పాల్గుణ బహుళ పంచమి శనివారం తేది:30-03-2024 శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలుజరుగును. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవములు వేద, దివ్య, ప్రబంధ గోష్టి యుక్తముగా విద్యుత్ దీపాలంకరణలతో, విశేష పుష్పాలంకరణలతో భాగవత జన నయనా నందకారముగా లోక కళ్యాణార్థమై అత్యంత వైభవంగా ఈ బ్రహ్మోత్సవాలు జరుగునని తెలిపారు. చలువ పందిళ్ళు, ప్రత్యేక దర్శనముకు క్యూలైన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు నీటి సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అని అన్నారు. శానిటేషన్, ఉచిత ప్రసాదం ఏర్పాటు, వివిధ దేవస్థానముల నుండి అదనపు సిబ్బంది, ఎన్ఎంఆర్ సిబ్బంది ఏర్పాటు చేస్తున్నానని అన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఆర్డీవో, నగర డి ఎస్పీ, మున్సిపల్ అధికారులు, ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు

## విక్రయిస్తే కఠిన చర్యలు

## - ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**పర్యావరణ పరిరక్షణకై ప్రభుత్వం నిర్దేశించిన 130 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. స్థానిక చిన్న బజార్, శిఖరం వారి వీధి, ట్రంక్ రోడ్డు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను గుర్తించి 80 కిలోగ్రాములను సీజ్ చేశారు. దుకాణాల యజమానులకు 40 వేల రూపాయల జరిమానా విధించి, మరోసారి నిషేధిత ఉత్పత్తుల విక్రయాలు జరిపితే దుకాణాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్టవ్యతిరేకమైన చర్యలని ప్రజలంతా అవగాహన పెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ తెలియజేసారు. ఈ దాడుల్లో నగర పాలక సంస్థ శానిటరీ సూపరవైజర్ సురేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్లు షరీఫ్, ఆశీర్వాదం,అశోక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాపూరు ని అభివృద్ధి చేసి చూపిస్తా..

## నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



**రాపూరు మేజర్ న్యూస్ :** అభివృద్ధికి నోచుకోని రాపూరు కి మంచి రోజులు రాబోతున్నాయని ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ చైర్మన్ తిరుపతి జిల్లా వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం మద్దిలమడుగులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి నేను పోటీ చేస్తున్నట్లు నేను గెలిచిన తర్వాత రాపూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాపూరు లో మూడు రోజులపాటు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఊరి బాగోగులు ప్రజల కష్టాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. రాజకీయ కారణాలతో అర్హత ఉన్న ఇచ్చిన ఇళ్ల పట్టాలను తొలగించిన వారందరికీ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తానని అభివృద్ధికి నోచుకోని రాపూరు లో డ్రైనేజ్, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి చెందిన150 ఎకరాలతో స్వామివారి సహకారంతో టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాపూరు మండలంలోని వైయస్సార్సీపి నాయకుల మధ్య ఎటువంటి వర్గ పోరు లేదని వైఎస్ఆర్సిపి జండా మోసే ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతామని చెప్పినారు బాగుందా. అలాగే గడ్డం బుజ్జమ్మకు సీఎం సహాయ నిధి కింద ఆరు లక్షల రూపాయలు నగదు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాప కన్ను దయాకర్ రెడ్డి, జె సి ఎస్ మండల ఇన్చార్జ్ దందోలు నారాయణరెడ్డి, దుగ్గి రెడ్డి, నరసింహారెడ్డి, గ్రామ వైద్యులు ఖాదర్ బాషా, మాద మాల పిచ్చిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.